TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 110 ISSUE NO : 110 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, సెప్టెంబర్ 26 2025 Friday,September,26,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

విలేకరులు కావలెను
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666


# రెడ్ అలెర్ట్

## తెలంగాణలో భారీ వర్షాలు..

### కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన
- విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన


2లో

రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో

## కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..


2లో

- కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాజ్‌భవన్‌కు చేరిన దస్త్రం
- ఫైల్‌పై న్యాయనిపుణుల అభిప్రాయం కోరుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కేటీఆర్ ఆదేశాలతోనే రూ. 54.88 కోట్ల నష్టం జరిగిందన్న ఏసీబీ నివేదిక
- విజిలెన్స్ కమిషనర్ కూడా ప్రాసిక్యూషన్‌కు గ్రీన్ సిగ్నల్
- ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై చర్యలకు కేంద్ర అనుమతి కోసం లేఖ

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

## నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబర్25:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు– చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. **మిగతాది 2లో...**



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

## వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ



**హైదరాబాద్,సెప్టెంబర్25 :** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. **మిగతాది 2లో...**

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు


2లో.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం


- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్25:** దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం మిగతాది 2లో...



# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం
- కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్
- ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు


2లో.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

సిఎస్ రామకృష్ణారావు వెల్లడి


2లో

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

## వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

## ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25 :** బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. **మిగతాది 2లో...**



# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు.



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..

రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన ఫార్ములా ఈ-రేసు కేసు వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సంబంధిత దస్త్రం రాజ్‌భవన్‌కు చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఫైల్‌ను అందుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, దీనిపై న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వారి సూచనల అనంతరం గవర్నర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అంతకుముందు, ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏసీబీ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషనర్ కూడా ఇందుకు పచ్చజెండా ఊపారు. ఈ సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం ఇప్పుడు గవర్నర్ అనుమతి కోసం ఫైల్‌ను ముందుకు పంపింది.

**ఏసీబీ నివేదికలో కీలక ఆరోపణలు**

ఫార్ములా ఈ-రేసు ఒప్పందం నుంచి నిధుల చెల్లింపుల వరకు అనేక నిబంధనలను ఉల్లంఘించారని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రెండు విడతల్లో విదేశీ కరెన్సీ రూపంలో డబ్బు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లిందని



పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ ప్రక్రియ మొత్తం జరిగిందని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తెలిపినట్లు సమాచారం. ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థ, ఏస్ నెక్ట్స్‌జెన్ సంస్థ ఎండీలను ఏసీబీ నిందితులుగా చేర్చింది. ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దీంతో, ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతినివ్వాలని కోరుతూ కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లేఖ రాయనున్నట్లు తెలిసింది.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

## సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

## సిఎస్ రామకృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్25:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# హై అలెర్ట్

**హైదరాబాద్,సెప్టెంబర్25:** తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు-, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ-÷-న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగిద్దాం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**




**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్25:**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాద్ నగర్ పట్టణంలోని బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు లష్కర్ నాయక్ ఆధ్వర్యంలో జన్ సంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై దీన్ దయాళ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పండిత్ దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్న గౌడ్, కుడుముల బాల్ రాజ్, రాజు నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుడి పై దాడి చేసిన స్థానిక యువకుడు....



**నమస్తే భారత్ :**గోదావరి స్నానాలు ఘాటు వద్ద పవిత్ర స్నానాలు ఆచరిస్తుండగా, పిండ ప్రధాన, పూజా సామాగ్రి ఇష్టానుసారంగా అధిక రేట్లు అమ్ముతున్నారని ప్రశ్నించిన భక్తుడు...! ఆగ్రహించిన స్థానిక యువకుడు, భక్తుడి పై, ఇష్టానుసారంగా బూతులు తిట్టి, ఆపై దాడి చేసినట్లు తెలుస్తుంది... దాడిలో భక్తుడు తలకి గాయం కాగా, తలకు రక్తం వస్తుండడంతో భయభ్రాంతులకు గురై కన్నీరు పెడుతున్న ఇద్దరు చిన్నారులు....దాడి చేసిన వ్యక్తి కరకట్ట వద్ద పిండ ప్రధాన సామాగ్రిలు అమ్ముతున్నట్లు తెలుస్తోంది.దాడి సమయంలో యువకుడు మద్యం సేవించి ఉన్నాడని, దాడికి గురైన కుటుంబం తెలుపుతుంది....దాడి చేసిన యువకుడు పై ఫిర్యాదు చేయడానికి భక్తుడు పోలీస్ స్టేషన్ కి వెళుతున్నట్లు తెలుస్తుంది....భక్తులపై దాడిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది..

# షిర్డీసాయి ఆలయంలో అన్నదానం...



**నమస్తే భరత్,,,25=9=2025=నారాయణపేట జిల్లా,,,రిపోర్టర్ లక్ష్మణ్:**మక్తల్ పట్టణంలోని షిర్డీసాయి ఆలయంలో గురువారం స్థానికులు కిరణ్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు చీరాల క్రిష్ణమూర్తి, మాధవి దంపతులు అన్నదానం చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత దాదాపు 300 మంది వరకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాయి కిరణ్, డాక్టర్ సాయి కీర్తి, సాయి వర్ధన్, సుజాత టీచర్, ఆశన్న, మామిళ్ల పృథ్వీ రాజ్, విద్యా సాగర్, ఆలయ కమిటీ సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నూతన భవనానికి భూమి పూజ



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**నారాయణపేట్ జిల్లా, ఊట్కూర్ మండలంలోని అమీన్పూర్, గ్రామ పంచాయతీ భూమి పూజ కార్యక్రమంలో, ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విగ్నేశ్వర రెడ్డి, మాట్లాడుతూ.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రివర్యులు పశు సంవర్ధక మత్స్యశాఖ డైరీ క్రీడాలు యువజనుల శాఖ మాత్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి. ఆదేశాల మేరకు ఊట్కూర్ మండలంలోని,అమీన్పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వ్యయం 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.పంచాయతీ నూతన భవనానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షుడు మహేష్, ఊట్కూరు గ్రామ అధ్యక్షుడు లింగం, పిఏసి హెచ్ చైర్మన్ బాల్రెడ్డి బసవరాజ్ గౌడ్ అమీన్పూర్ గ్రామ మాజీ, సర్పంచ్ సరోజనమ్మ, ఎంపిటిసి శేఖర్ రెడ్డి, షఫీ మక్బూల్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం,జరిగింది.

# సీతారాంపురం కాలనీలో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు



**నమస్తే భరత్:- మరిపెడ:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో సీతారాంపురం కాలనీలో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అనేక రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి తొమ్మిది రోజులు ఆటపాటలతో బతుకమ్మను గంగమ్మ ఒడిలో చేర్చుతారు. బతుకమ్మ పండుగలో వివిధ రకాల పూలను పేర్చడం తెలంగాణ మహిళల జీవితాలు కష్టసుఖాలతో ముడిపడి ఉంటాయని వారి నమ్మకం, ప్రకృతిలో సహజసిద్ధంగా లభించిన వివిధ రకాల పువ్వులను ఒకే విధంగా పేర్చటం బతకమ్మ ప్రాముఖ్యత ఈ పండగ ప్రతి సంవత్సరం ప్రకృతిలో పువ్వులు పూసే సమయం సెప్టెంబర్ మాసం అమావాస్యలో రావడం విశేషం ప్రపంచంలో ఎక్కడ లేనటువంటి సంస్కృతి సాంప్రదాయం ప్రకృతిలోని తిరోక్క పువ్వులను పేర్చి దేవతల పూజించడం తెలంగాణ ఆడపడుచుల నమ్మకం ఇలా పూజించడం వల్ల ఆడపడుచుల గృహంలో సుఖ సంతోషాలతో ఉంటుందని వారి యొక్క నమ్మకం ఈ పండగలో అన్నదమ్ములు అక్క చెల్లెలు అన్ని బంధాలు వివిధ రకాల పువ్వులు ఒకే పువ్వుగా పరిమళించే ల ఉండడం బతుకమ్మ గొప్పదనంగా చెప్పుకోవచ్చు అందు కొరకే తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ పండుగను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ప్రపంచ దేశాలు సైతం బతుకమ్మ పండుగను అనుకరిస్తుండడం తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగకు ఉన్న గొప్పదనం ఈ పండగ ధరణిలోని ఎవ్వరు ఎక్కడ చేయనటువంటి పండగ బతుకమ్మ పండగ. ఈ కార్యక్రమంలో.ఉమారణి.స్వప్న ,రమ దేవి ,గౌతమి తదితరులు పాల్గొన్నారు

# కొంపల్లి వెంకట్ గౌడ్ మరణం తెలంగాణాకు, బహుజన ఉద్యమాలకు తీరని లోటు

**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**



**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్25:**కొంపల్లి వెంకట్ గౌడ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇది నిజం కాకుండా ఉంటే బావుందని, వెంకట్ మరణం తెలంగాణాకు, బహుజన ఉద్యమాలకు తీరని లోటని, ఒక మంచి మిత్రుడిని కోల్పోవటం బాధాకరమని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధనలో తనకంటూ ఒక గుర్తింపు పొందారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రో, జయశంకర్ సార్ "ఒడవని ముచ్చట"గా, విద్యాసాగర్ రావు ఆలోచనలను "నీళ్ళ ముచ్చట" గా,దళిత బహుజన విప్లవ వీరుడు "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" జీవిత చరిత్ర, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం, మరియు ప్రముఖ సాహితీ వేత్త నోముల సత్యనారాయణ జీవిత చరిత్ర లను గ్రంధస్తం చేసిన గొప్ప వ్యక్తి. తన జీవిత కాలం తెలంగాణ భావజాలాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అద్వితీయం. తన రచనల ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు, గౌడన్నల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ఈ తరానికి అందించారు. వారి మరణానంతరం వారి పార్థివ దేహం కూడా సమాజానికి ఉపయోగ పడాలని మీదుగానే గాంధీ హాస్పిటల్కు దానం చేసిన గొప్ప వ్యక్తి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.వెంకట్ రచనలు చారిత్రక గ్రంథాలు, తరతరాలకు స్ఫూర్తినిస్తూ, వారి జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతాయి అన్నారు.

# ఈవిఎం లకు కట్టుదిట్టమైన భద్రత



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లా కేంద్రం లో ఈవీఎం లు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురు వారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ ముందు గల ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబం ధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల ప్రకారం ఎప్పటికప్పుడు ఏవీఎం, వీవీ ప్యాట్ ల గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అందులో భాగంగానే గురువారం ఈవిఎం గోదామును త్రైమాసిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. గోదాములో ఏర్పాటు చేసిన కార్బన్ డై ఆక్సైడ్ ఎక్స్ టింగ్ షర్స్ కాల పరిమితి ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్ వాటి స్థానంలో కొత్త వాటిని అప్పటికప్పుడే తెప్పించి గోదాములో పెట్టించారు. గోదాము ప్రహరీ గోడ కింది భాగం రంధ్రాలు పడటం గమనించిన కలెక్టర్ వెంటనే ఆర్అండ్ బీ డీఈ ని పిలిపించి, మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, రాణి దేవి, బీ ఆర్ ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిజెవైఎం నగర అధ్యక్షుడు జాజాపూర్ మణి శంకర్, టీడీపీ నాయకుడు రాఘవ చౌదరి, బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**డీఎంహెచ్ఓ రవి రాథోడ్**



**నమస్తే భారత్ :-తొర్రూరు:**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో. బంగారు బతుకమ్మ ఉయ్యాలో. అంటూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి మహిళా ఉద్యోగులు ఆడి పాడి సందడి చేశారు. మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు.ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు. డీసీహెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్,తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు లతో కలిసి డిఎంహెచ్వో మాట్లాడారు.పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా పండుగ నిలుస్తుందని తెలిపారు.డాక్టర్ చింతా రమేష్ ,డాక్టర్ సుగుణాకర్ రాజు లు మాట్లాడుతూ.బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమంగా బతుకమ్మలను తీర్చిన ఆరోగ్య సిబ్బందికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి,వైద్యులు డాక్టర్ పంచగిరి గిరిప్రసాద్, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ గడ్డం రాజు, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మిరాజ్, డాక్టర్ మానస, సిహెచ్ఓ విద్యాసాగర్, డిపిఎంఓ వనాక రెడ్డి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఉద్యోగాలు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలి



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**తెలంగాణ గురుకుల నియామక సంస్థ 2023 లో వివిధ గురుకులాలలో ఉపాధ్యాయ మరియు వివిధ ఉద్యోగాల కోసం ప్రకటించిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ అవరోహణ క్రమంలో భర్తీ చేయకపోవడం వలన ఒకొక్క అభ్యర్థి ఉద్యోగం వస్తుందో రాదో అని మొదట భర్తీ చేసిన ఉద్యోగంలో చేరారు.ఆతర్వాత దానికన్నా పెద్ద ఉద్యోగం వస్తే దానికి వెళ్లారు.ఇలా చేయడం వలన ఒక అభ్యర్థి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను వెళ్ళి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకొని అందులో ఏది పెద్ద పోస్ట్ ఉంటే దానిలో జాయిన్ కావడం వలన సుమారు 2500 పోస్టులు బ్యాక్ లాగ్ అయ్యాయి. రాష్ట్ర హైకోర్టు లో 600 మంది అభ్యర్థులు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలి అని పిటిషన్ వేశారు.నిన్న హైకోర్టు కూడా తదుపరి గురుకుల ఉద్యోగాలు పిటిషనర్ అభ్యర్థులతో భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.కేవలం పిటిషనర్ తో భర్తీ చేస్తే మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంది.కావున 1:2 లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన మొత్తం అభ్యర్థుల్లో తదుపరి మెరిట్ అభ్యర్థులతో ఉద్యోగాలు భర్తీ చేయాలని 1:2 గురుకుల ఉపాధ్యాయ సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థి హెచ్.నర్సింహా, డీఎడ్, బీఎడ్ మరియు విద్యావంతులు దొరోల్ల కృష్ణయ్య,సూర్యకాంత్,ఉప్పు ఆంజనేయులు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వెల్దేవి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు



**నమస్తే భారత్:-అడ్డగూడూరు:**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామంలోని రోడ్లపై చెత్తా చెదారం లేకుండా చూసుకోవాల్సిన సిబ్బంది కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. అసలే బతుకమ్మ దసరా పండుగ సంబరాల సమయంలో గ్రామాన్ని విడిచి బ్రతుకుతెరువు కొరకు వెళ్లిన ప్రజలు తిరిగి తమ సొంత గ్రామాలకు చేరే సమూహం. .గ్రామాల పరిస్థితి చూసి ఇదేం గ్రామంరా నాయనా అనే పరిస్థితి నెలకొంది. గ్రామ సిబ్బందిపై బాధ్యతలు తీసుకోవాల్సిన సెక్రటరీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. బజార్లలో నీరు నిలిచి దోమలు,ఈగలు,క్రిమి కీటకాలు చేరి చాలా రోజుల నుండి దుర్వాసన విరజిల్లుతున్న పట్టించుకున్న పాపాన పోవట్లేదని గ్రామస్తులు తెలిపారు.పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే ట్రాక్టర్ చెడిపోయిన సంగతి నడిపి డ్రైవర్ సంబంధిత అధికారి సెక్రెటరీకి తెలపాలి సెక్రెటరీ ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసి ట్రాక్టర్ కు కావలసిన ఫండ్స్ మంజూరు చేసుకోని గ్రామంలోని చెత్త చెదారం లేకుండా సెక్రెటరీ శ్రద్ధ తీసుకొని పనులకు ఆటంకం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని గ్రామస్తులు అన్నారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలో 84 మంది మల్టీపర్పస్ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇష్టం గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 9.500 ప్రభుత్వం ప్రతి వ్యక్తికి వేతనాన్ని చెల్లిస్తుంది. ఇప్పుడు సకాలంలో ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలను సర్దుకునేందుకు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా వారి వేతనాన్ని సకాలంలో అందిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామ సిబ్బంది వీధుల్లోకి రాకుంటే పంచాయతీ సెక్రెటరీ సిబ్బందిని మార్చి వెంటనే గ్రామంలోని పనులను సాఫీగా సాగేటట్టు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్**




**నమస్తే భారత్:- కేసముద్రం:**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్.విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ. ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను, యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖసంతోషాలతో.ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్,రాజు,హరీష్, రాజేష్,విజయ్, మధుకర్,సంతోష్, రాజేష్,నరేందర్,సురేష్, అనుదీప్,సురేష్, ప్రభాకర్,రమేష్,సాయి,హరీష్, బాలరాజు సత్యప్రసాద్, మహేష్, యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్,వల్లాల శ్రావణ్ గౌడ్,తీగల మనోజ్ గౌడ్,మెంచు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

శుక్రవారం,
సెప్టెంబర్ 26, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఘనంగా పండిత్ దీన దయాల్ జయంతి వేడుకలు



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**భారతీయ జనతా పార్టీ ఉట్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షులు,చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ. 1952లో దీన దయల్ జన సాంగ్ లో చేరి 1967లో జన సాంగ్ అధ్యక్ష పదవి చేపట్టాడు, శ్యామ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం పార్టీ బాధ్యతను వీరు భుజాన వేసుకొని విజయపతంలో నడిపించారు. భారతీయ జన సంఘం సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి “ఏకాత్మత మానవతా వాదము” అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు,ఆ యొక్క సిద్ధాంతం ఉనికి పుచ్చుకొని ప్రతి కార్యకర్త వారి అడుగుజాడల్లో నడవాలన్నారు . ఆ తర్వాత జనసంగ్ నుంచి భారతీయ జనతా పార్టీలో ఏర్పడడం జరిగింది. పండిత దీన దయాల్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ యొక్క ఆశయాలు నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ,ఆ యొక్క కలలను నెరవేర్చి భారతీయ జనతా పార్టీగా ప్రపంచ దేశాల్లో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన వ్యక్తి , నరేంద్ర మోడీ దేశ ప్రజలు ఈయనకు మద్దతుగా నిలిచారు. సుస్థిరపాలనందించిన ఏకైక ప్రభుత్వం భారతీయ జనతా పార్టీని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు భరత్ మాజీ మండల అధ్యక్షులు రమేష్,మాజీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గోపాల్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అట్లా బతుకమ్మ సందడి



**నమస్తే భరత్ :-మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో 5వ రోజు అట్ల బతుకమ్మను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ హాజరై బతుకమ్మను ఆరాధించారు. వైద్య సిబ్బంది అందరూ కలిసి అటపాటలతో సందడి చేసి పండుగ వాతావరణాన్ని అలరించారు. ఈ వేడుకలో డాక్టర్ స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మికుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్య కేంద్రంలో పూలదండలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ సిబ్బంది గోళ్ళు మోగిస్తూ, జానపద గీతాలు పాడుతూ సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఘనంగా మరిపెడలో లంబాడీల ఆత్మగౌరవ సభ



**నమస్తే భారత్ :-మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గం, మరిపెడ మండల మున్సిపల్ కేంద్రంలో లంబాడీల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో లంబాడీ ఆత్మగౌరవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, మహబూబాబాద్ మాజీ ఎంపీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువనేత డిఎస్ రవిచంద్ర నాయక్ పాల్గొని లంబాడీల హక్కుల పరిరక్షణపై ,నాయకులు మాట్లాడుతూ ,గత అసెంబ్లీ ఎన్నికల్లో లంబాడీ సోదరుల పూర్తి మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు లంబాడీలపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని,ఇది లంబాడీలను అణగదొక్కే ప్రయత్నమేనని తీవ్రంగా విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా లంబాడీ సోదర, సోదరీమణులు, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, రైతులు, సంఘాల నాయకులు ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావాత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


# వీరారం అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు



**నమస్తే భారత్:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వీరారం గ్రామపంచాయతీ లో మరిపెడ ఐసీడీఎస్ ప్రాజెక్టు యల్లంపేట సెక్టర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నిర్వహించిన అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తంగేడు, గునుగు, చేమంతి తో పాటు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడి కోలాటం వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడీ సూపర్వైజర్. ఉష. మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం వీ రారం అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించినట్లు సూపర్వైజర్ ఉష తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ . కవిత. అహల్య. శ్రీవాణి. అచ్చమ్మ. పద్మ. హిర. బి కవిత. లక్ష్మి. అయ్యా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు వైద్యులు నిబంధనలు పాటించాలి

### డి ఎం హెచ్ ఓ రవి రాథోడ్



**నమస్తే భారత్ :-తొర్రూరు:**ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని సాయి అమృత హాస్పిటల్ ను గురువారం జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని వివిధ విభాగాలు, అవుట్ పేషెంట్ విభాగం, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, రికార్డులు పరిశీలించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో బోర్డులపై చికిత్స ధరల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధన మేరకే వైద్యం అందించాలని, అర్హతలకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు అనుమతి పత్రాలను పునరుద్ధరించుకోవాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2010 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇరుకు గదుల్లో ఆసుపత్రులు నిర్వహించవద్దన్నారు. తనిఖీలో సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొందుర్గు మండల కేంద్రంలో ఘనంగా పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్25:**పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కొందూరు మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో మొక్కలు నాటి, అనంతరం పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఏకాత్మతా మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలను విరివిగా ప్రచారం చేసిన మహనీయుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను



సాధించే దిశగా కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలందరూ మొక్కలు నాటి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు మంగన్న బలవంత్



రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, లష్కర్ నాయక్, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్న గౌడ్, నవాది రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ చారి, ఎర్ర రవి, రాజు నాయక్, బూత్ అధ్యక్షులు నర్సింలు, లక్ష్మయ్య, గాలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

### మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కోరామని హరిభూషణ్ పటేల్

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్25:**షాద్ నగర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కోరమని హరిభూషణ్ పటేల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీ అందే బాలయ్య హాజరై, ఉపాధ్యాయఆశయాలు, సిద్ధాంతాలు నేటి భారతీయ జనతా పార్టీ పాలనలో ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో గత 11



సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తోంది. ఇది ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం (చివరి మనిషి వరకు సంక్షేమ ఫలాల)ను కార్యరూపంలో పెట్టే దిశగా కృషి చేస్తోంది,” అని తెలిపారు. కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ ఉపాధ్యక్షులు మల్చలం రాము,ప్రధాన కార్యదర్శి జంబుల నర్సింలు,పట్టణ లీగల్ సెల్ పాసోజు శివ,ఫరుఖ్‌నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్, మరియు అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను సాధించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని,ఆయన చూపిన మార్గదర్శకత్వం నేడు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తోందని,మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఉపాధ్యాయ సిద్ధాంతాల ప్రకారమే ఉన్నాయని తెలియజేశారు. పట్టణంలో నిర్వహించిన జయంతి కార్యక్రమం ప్రజలకు మంచి,చక్కటి సందేశాన్ని అందించింది.

# 2000 వేల మొక్కలకు శ్రీకారం చుట్టిన లక్ష్మీదేవుని పల్లి బీజేపీ..



### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్ 25:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని సేవ పక్వాడ్ జిల్లా కో కన్వీనర్ పసుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా 2000 మొక్కలు నాటటానికి శ్రీకారం చుట్టారు ఇట్టి కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి హాజరై దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవుని పల్లి సీనియర్ నాయకులు శివ కుమార్ గౌడ్ చేతుల మీదగా జండా ఆవిష్కరణ చేయటం జరిగింది ముఖ్య అతిథుల తో పాటు పాల్గొన్న కొందుర్గ్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఈసారి సత్యనారాయణ ,బోయ కురుమయ్య









,బీజేపీ షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు భూషణ్ పటేల్,పరుఖ్ మండల అధ్యక్షులు పిట్టెల సురేష్ బి హెచ్ వై ఎమ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి వంశీకృష్ణ,పద్మ కృష్ణయ్య, యాదయ్య కు గ్రామస్తులు అంత కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ: “దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆలోచనలతో ప్రేరణ పొంది, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి. వృక్షం ఉంటే వాయువు, నీరు, జీవం అన్నీ ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని మనందరి బాధ్యత.” అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య మాట్లాడుతూ: “ఈ మొక్కలు నేడు చిన్నగా ఉన్నా రేపు పెద్ద చెట్లుగా పెరిగి మనకు ప్రాణవాయువును ఇస్తాయి. భవిష్యత్ తరాలకు ఇది గొప్ప కానుక అవుతుంది. ప్రతి ఒక్కరూ మొక్కలను పిల్లలలా కాపాడాలి.” అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్ గోపాల్ శివ అశోక్ మధు గోపయ్య చంద్రశేఖర్ నరేందర్ నర్సింలు శ్రీనివాస్ రమేష్ గణేష్ మల్లేష్ రాజు చందు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ డిప్యూటీ సెక్రటరీ హేమచంద్ర

**చర్ల, సెప్టెంబర్ 25,నమస్తే భారత్ న్యూస్ ప్రతినిధి:**చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్లను అకస్మికంగా తనిఖీ చేసిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రటరీ హేమచంద్ర. ఈ సందర్భంగా హేమచంద్ర మాట్లాడుతూ రేపు జరగబోయే పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించాలని, కళాశాలకు తల్లిదండ్రులు సందర్శించి పిల్లల యొక్క ప్రగతి - పాటవాలను తెలుసుకోవాలని,బోర్డు సెక్రటరీ కృష్ణా ఆదిత్య ఆదేశాల ప్రకారం కళాశాలలో సీసీ కెమెరాలు మరియు కళాశాల అభివృద్ధి కొరకు నిధులను వెచ్చించి విద్యార్థుల అభ్యున్నత కొరకు ఫిజిక్స్ వాలా లాంటి ఆన్లైన్ తరగతులను నిర్వహిస్తూ, పిల్లలను వివిధ రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నారని,కనుక ప్రభుత్వ



జూనియర్ కళాశాల చర్లలో చదువుతున్న పేద పిల్లలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ జయ శ్రీ, మరియు కళాశాల లెక్చరర్స్ నందికొండ వెంకన్న,శెట్టి ప్రసాద్,దీప, నవీన్,ప్రభాకర్, గంగరాజు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నమస్తే భారత్ :-తొర్రూరు:**తొర్రూర్ పట్టణంలోని పద్మావతి నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరక పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది ఆడి పాడారు. ఒక్కేసి పువ్వేసి చందమామ. ఒక్కజాములాయే చందమామ అంటూ పాటలు పాడారు. అనంతరం శ్రమదానం నిర్వహించారు. ఏ సి డి పి ఓ మాట్లాడుతూ. తెలంగాణ అస్థిత్వం, ఆచార వ్యవహారాలకు బతుకమ్మ పండగ అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి, ఓషన్ అభియాన్ కన్వీనర్ నడిగడ్డ అశోక్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ జన సంఘ్ పూర్వ అధ్యక్షులు మహనీయులు శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా

**- ముఖ్యఅతిథిగా బిజెపి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.**



**నమస్తే భరత్ :- హైదరాబాద్:**కవాడిగూడ డివిజన్ మోతిలాల్ నెహ్రూ నగర్ డి.బి.ఆర్ మిల్ దగ్గర ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి మన ప్రియతమ నాయకులు జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ఆ మహా నీయునికి ఘన నివాళులర్పించారు.అలాగే మన ప్రియతమ నాయకులు లక్ష్మణ్ అన్న ముషీరాబాద్ అసెంబ్లీలో డివిజన్లో కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాలలో అయన పాల్గొన్నారు.కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచన శ్రీ అధ్వర్యంలో డి.బి.ఆర్ మిల్ దగ్గర జరిగిన స్వచ్ఛభారత్ మరియు చెట్లు నాటే కార్యక్రమము అయన పాల్గొన్నారు.ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ అధ్వర్యంలో చెట్లు నాటే మరియు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.రామ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రవి చారి ఆధ్వర్యంలో పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ క్యాంపు కార్యక్రమం అయన పాల్గొన్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ లో జరిగిన వివిధ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు అసెంబ్లీ ముఖ్య నాయకులు మరియు అధ్యక్షులు అన్ని మూవ్ చాలా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో మధ్యతరగతి ప్రజలకు మేలు భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:** సామాన్య, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం జీఎస్టీ లో సమూల మార్పులను తీసుకొచ్చిందని భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబ్ లకు తీసుకుని రావడం,అందులోనూ సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగ పడే అనేక వస్తువుల్లో టాక్సీలను తొలగించడం జరిగిందని తెలిపారు. కొన్ని వస్తువులకు ఐదు శాతం కుదించడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 3.25 కోట్ల మందికి ప్రయోజనం చేకూరడంతో పాటు రూ.35 నుంచి 40 వేల కోట్లు ఆదా అవుతుందని తెలిపారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాలతో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు మేలు జరుగుతుంటే కొన్ని పార్టీలు గగ్గోలు పెడుతున్నాయన్నారు.రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవ చేశారు.జీఎస్టీ ని సరళీకృతం చేస్తున్న సమయంలో ధరలు పెరిగాయని విమర్శించిన పార్టీలే నేడు మరోలా అంటున్నాయని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి ధరలు తగ్గడం వల్ల పేదలకు వ్యవసాయ రంగంలో రైతులు ఉపయోగించే పనిముట్ల ధరలు తగ్గడం వల్ల అనేకమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ప్రపంచంలోని పలు దేశాలు ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రధాన మంత్రి పేదల సంక్షేమమే లక్ష్యంగా ధరలు తగ్గింపు చేపట్టడం అభినందనీ యమన్నారు.జీఎస్టీ వల్ల కలిగిన ప్రయోజనాలను బిజెపి కార్యకర్తలు వ్యాపారవేత్తలకు,ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి భాద్యత:81 బెటాలియాన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఎస్ ఎన్ పురం







**చర్ల,సెప్టెంబర్ 25,నమస్తే భారత్ న్యూస్ ప్రతినిధి:**గురువారం నాడు 81 బెటాలియన్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయం,సత్యనారాయణ పురం (థానా చెర్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) స్వచ్ఛతా హీ సేవా అభియాన్ శుభ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, కేరళ-కర్ణాటక సెక్టార్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, డాక్టర్ విపుల్ కుమార్ ఐపీఎస్ మరియు 81 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. ఉదయం ఎనిమిది గంటలకు ఈ కార్యక్రమం జెండా ఊపి ప్రారంభించారు. దీని తర్వాత అన్ని అధికారులు, జవాన్లు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక పౌరులు స్వచ్ఛతా హీ సేవా అభియాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ విపుల్ కుమార్, ఐపీఎస్ దళ అధికారులు,జవాన్లు మరియు స్థానిక పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ప్రభుత్వం లేదా ఏదైనా సంస్థ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి విధి అని అన్నారు. తమ ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా సహకరించాలని ఆయన దళం మరియు పౌరులకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే స్వచ్ఛతా కార్యక్రమం లక్ష్యం కేవలం పరిశుభ్రత మాత్రమే కాదు, సమాజంలో సమగ్రత, పరస్పర సామరస్యం మరియు సహకార స్ఫూర్తిని బలోపేతం చేయడమని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన అధికారులు, సైనికులు తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని శుభ్రంగా ఉంచడంలో ఎల్లప్పుడూ సహకరిస్తామని ప్రమాణం చేశారు. ఈ ప్రచారం సందర్భంగా ప్రధాన కార్యాలయ ప్రాంగణం, నివాస ప్రాంతం,చుట్టుపక్కల రోడ్లు మరియు ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. రాజేష్ డోగ్రా (డిప్యూటీ కమాండెంట్), ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ నరేంద్ర కుమార్ యాదవ్ మరియు సబార్డినేట్ రాజువర్మ ఎస్ హెచ్ ఓ, చర్ల,డాక్టర్ నగేష్ పీహెచ్సి ఎస్ ఎన్ పురం, గ్రామ పంచాయతీ అధికారి ప్రియదర్శిని,గ్రామ పంచాయతీ అధికారి ఈ శ్రీరామ్ మూర్తి కలివేరు,గ్రామ పంచాయతీ అధికారి శోభారాణి,ఆర్ కొత్తగూడెం మరియు గ్రామ పౌరుల, పెద్దలు,పత్రికా మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనితో పాటు, స్థానిక పౌరులు, ఈ ప్రచారంలో పాల్గొన్నారు. విద్యార్థులు పరిశుభ్రత ఆధారంగా నినాదాలు మరియు పోస్టర్లను ప్రదర్శించారు, ఇది ప్రజలను ప్రేరేపించింది. పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరాయంగా అమలు చేయాల్సిన తీర్మానం అనే సందేశాన్ని అందించడానికి పాల్గొన్న వారందరూ కలిసి వచ్చారు. కార్యక్రమం ముగింపులో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరియు కమాండెంట్ పాల్గొన్న వారందరినీ ప్రోత్సహించి వారి సహకారాన్ని అభినందించారు. ఈ ప్రచారం ద్వారా స్థానిక పౌరులు మరియు బలగాల సిబ్బంది మధ్య పరస్పర సహకారం మరియు సమాజ సంబంధాలు కూడా బలోపేతం అయ్యాయన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు వీరయ్య మృతి



**నమస్తే భారత్ :-తొర్రూరు:**తొర్రూరు మండలం లోని హరిపిరాల గ్రామానికి చెందిన రైతు తల్లూరి వీరయ్య గురువారం ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం తనకు ఉన్న పశువుల కోసం వ్యవసాయ బావి వద్ద గడ్డి కోస్తుండగా విద్యుత్ వైర్లను గమనించకుండా కొడవలితో గడ్డి కోస్తున్న క్రమంలో వైర్లు ప్రమాదవశాత్తు తగిలి వీరయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య లక్ష్మి తో పాటు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద రైతు విరెను ప్రభుత్వము ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై ర్యాలీ



**నమస్తే భారత్ :-తొర్రూరు:** తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా 6వ రోజు గురువారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో డ్రగ్స్ నివారణ మరియు డ్రగ్స్ తీసుకోవడం వలన వచ్చే అనర్థాలను గురించి భారీ ఎత్తున ర్యాలీ తీసి చింతలపల్లి గ్రామ యువకులకు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకురాలు జీడుగు సువర్ణ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మానవాళికి ప్రమాదకరం కాబట్టి యువకులు, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తాత్కాలిక ఉపశమనానికి సత్కారం కానీ డ్రగ్స్ వలన చాలా అనర్థాలు వస్తున్నాయి అందరూ డ్రగ్స్ రహిత సమాజం కొరకై నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు నాగరాజు, చింతలపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ అంజనేయులు, ఎన్ఎస్ఎస్ వాలెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మందులు విక్రయిస్తే చర్యలు

**నమస్తే భారత్ :-తొర్రూరు:**అధిక ధరలకు మందులు, ఔషధాలు విక్రయిస్తే సదరు ఫార్మసీ, ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని డిసిఐసి జిల్లా ఇంచార్జ్ వింజమూరి సుధాకర్ తెలిపారు. అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డి ఎస్ వెంకన్న నాయక్ 2024 అక్టోబర్ 8 న జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం లో ఫిర్యాదు చేశారు. జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డిఎస్ వెంకన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు పై విచారణ జరిపిన వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యుడు సుధాకర్ సదరు ఆసుపత్రి నిర్వాహకులకు నోటీసులు జారీచేసి వారి నుంచి రూ.5 వేల పరిహారం బాధితునికి ఇప్పించారు. గురువారం డివిజన్ కేంద్రంలో బాధితుడు వెంకన్నకు డిసిఐసి ఇంచార్జ్ పరిహారం సంబంధిత ప్రతిని అందజేశారు.వివరాల్లోకి వెళ్తే.మోకాలి నొప్పితో బాధపడుతున్న తల్లి ధరంసోతు లక్ష్మిని డి ఎస్ వెంకన్న మహబూబాబాద్ లోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చూపించాడు.వైద్యుడు మూడు రకాల టెస్టులు చేసి మందులు రాయగా ఆ మేరకు ఆసుపత్రిలోని సిద్ధార్థ మెడికల్ షాపులో రూ. 1000 విలువ చేసే మందులు కొనుగోలు చేశాడు. సదరు మందులపై ఎలాంటి బ్యాచ్ నెంబర్, తయారుచేసిన తేదీ ఎలాంటి వివరాలు లేకుండా ఉన్న మందులు బాధితునికి అంటగట్టారు. ఎమ్మార్పీ ధరలతో సంబంధం లేకుండా మందులు ఇచ్చారని, తగ్గించాలని కోరినప్పటికీ వినలేదనీ బాధితుడు పేర్కొన్నాడు.అధిక ధరలకు మందులు ఇచ్చారని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా మరో మారు ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు కోరగా స్పందించిన వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యుడు వారికి నోటీసులు జారీ చేశాడు. అధిక ధరలకు మందులను అంటగట్టిన ఆసుపత్రి నిర్వాహకుల నుంచి రూ.5 వేల పరిహారం బాధితునికి అందించారు.ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ.జిల్లాలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు, మెడికల్ దుకాణాల యాజమాన్యాలు



కలిసి సిండికేట్‌గా మారి ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే చర్యలు తీసుకుంటామన్నారు.ఎం ఆర్ పి ధరలకంటే మించి ఔషధాలు విక్రయిస్తే వారి నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ దారులకు నాణ్యమైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి దినోత్సవం



**నమస్తే భారత్ :-తొర్రూరు:**మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోతు దేవిలాల్ గార్ల ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ జాటోత్ రమేష్ నాయక్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇతను ఒక గొప్ప రాజకీయవేత్త సంఘసంస్కర్త, తత్వవేత్త, జాతీయవాది, మానవత్వవాదిగా ఎదిగారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ జిల్లా యువ సమన్వయకర్త బానోతు వీరన్న నాయక్, డైరెక్టర్స్ భూక్య శ్రీను నాయక్, ఎం. సాగర్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు




**చర్ల, సెప్టెంబర్ 25,నమస్తే భారత్ న్యూస్ ప్రతినిధి:**చర్ల మండల బీజేపీ కార్యాలయంలో గురువారం నాడు జరిగిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా పాహీం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ 1916 సెప్టెంబర్ 25న మధుర జిల్లాలోని నాగ్లా చంద్రభాన్ గ్రామంలో జన్మించారు. ఆయన పూర్తి పేరు దీన్ దయాళ్ ఉపాధ్యాయ, కానీ ఆయనను కుటుంబం ముద్దుగా దీన అని పిలిచేదనీ,పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రధాన ఆలోచనలు ఆయన భారతీయత, ధర్మం, ధర్మరాజ్యం మరియు అంత్యోదయ భావనలలో చూడవచ్చు అని అంత్యోదయ అనే పదం గాంధేయ నిఘంటువుకు చెందినది అయినప్పటికీ, అది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలలో అంతర్లీనంగా ఉంది. 'అందరికీ విద్య' మరియు 'హర్ హత్ కోకం, హరే?త్ కోపాని' అనే ఆయన దృక్పథం ఆయన ఆర్థిక ప్రజాస్వామ్య భావనలో పరాకాష్టకు చేరుకుంది. ఆర్థిక ప్రజాస్వామ్యం గురించి ఆయన తన ఆలోచనను వివరిస్తూ, "అందరికీ ఓటు రాజకీయ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అయితే, అందరికీ పని చేయడం ఆర్థిక ప్రజాస్వామ్యానికి కొలమానం అని పెద్ద ఎత్తున పరిశ్రమల ఆధారిత అభివృద్ధి, కేంద్రీకరణ మరియు గుత్తాధిపత్యం అనే ఆలోచనలను వ్యతిరేకిస్తూ, ఆయన స్వదేశీ మరియు వికేంద్రీకరణను సమర్థించారు. ఉపాధి అవకాశాన్ని తగ్గించే ఏ వ్యవస్థ అయినా అప్రజాస్వామికమని ఆయన అన్నారు.



మూలధనం మరియు అధికారం వికేంద్రీకరించబడే సామాజిక అసమానతలు లేని వ్యవస్థను ఆయన సమర్థించారు.అందరికీ స్వేచ్ఛ,సమానత్వం మరియు న్యాయం (ధర్మరాజ్యం), అందరికీ గరిష్ట మేలు (సర్వోదయ మరియు అంత్యోదయ) మరియు సంఘర్షణ కాదు,సంశ్లేషణ (సమన్వయ) ఆధారంగా జీవితానికి ఆధారం అయిన భారతీయ సంస్కృతి పునాదిపై బలమైన మరియు సంపన్నమైన భారత దేశాన్ని నిర్మించడం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల నాయకులు ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు,పొడియం నరసింహ,జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, మండల ఉపాధ్యక్షులు ముత్తారపు శ్రీనివాస చారి, చింతూరి విశ్వనాథం,బంధా మధు,కార్యదర్శి కుప్పా మాధవరావు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడులు



**నమస్తే భారత్ సెప్టెంబర్ 25 కల్వకుర్తి :**ఊరుకొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి. మాజీ అధ్యక్షులు ఆంజనేయులు. మండల ప్రధాన కార్యదర్శి పరశు రాం. మండల ఉపాధ్యక్షులు వెంకటేష్.శ్రీను. సందీప్ కుమార్. బండి మల్లేష్. కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి. దళిత మోర్చా అధ్యక్షులు రాములు. సీనియర్ నాయకులు ధర్మేందర్ రెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నిక సర్వే చేస్తున్నాం టికెట్ అలా నిర్ణయిస్తాం

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు.(గురువారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు.గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. (గురువారం) మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు.



అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు.'హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కవితది ఆస్తుల పంచాయతీ.'గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారా లు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాజగో పాల్ రెడ్డిపై హై కమాండ్ నిర్ణయం.'రాజగోపాల్ రెడ్డి అంశంలో హై కమాండ్ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది. రేవంత్ రెడ్డి, రెడ్డి సామాజికవర్గం అయినప్పటికీ బీసీల కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రేవంత్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా, సీఎంగా చూశాను వారిలో మార్పు ఏమీ లేదు. రేవంత్ రెడ్డి ఐదే ళ్లు సీఎంగా ఉంటారు. తెలంగాణ ఎన్నికల గెలుపులో రేవంత్ రెడ్డి పాత్ర ఉంది' అని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## .రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

**నమస్తే భారత్ సెప్టెంబర్ 25 తలకొండ పల్లి :**తలకొండపల్లి మండలం కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం నందు గురువారం సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఏడీ పద్మజ, ఆమనగల్ ఏడీ శోభారాణి, మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని, సింగల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తోనే రైతుల అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్ల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందని రైతులకు ఉచితంగా అందజేస్తుంది. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో వ్యవసాయ శాఖ కార్యాలయం అధికారులు సంప్రదించి సబ్సిడీ వేరుశనగ విత్తనాలను తీసుకోవాలని ఆయన కోరారు.సకాలంలో విత్తనాలు పంపిణీ చేయడంతో, ఎంతో ఆనందంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అంజయ్య గుప్తా, శ్యామ్ సుందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య, సీనియర్ నాయకులు రేణు రెడ్డి, డేవిడ్, చిన్న హరి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసిలు రమేష్, యాదయ్య,నాయకులు నరసింహారెడ్డి,యాదగిరి,పాండు, అధికారులు ఏవోలు శ్రీనాథ్, శిరీష, సుస్మిత, అనిత పాల్గొన్నారు.




# సృష్టి ఆసుపత్రి కేసులో ఈడీ ఎంట్రీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** సరోగసి పేరుతో సృష్టి ఆసుపత్రి వేదికగా డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసు వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంట్రీ ఇచ్చింది. అందులోభాగంగా ఆమెను మరికొద్ది రోజుల్లో ఈడీ ప్రశ్నించనుంది.పిల్లలు లేని దంపతులనే లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రత రూ. లక్షల్లో నగదు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. ఇదే విషయాన్ని పోలీసులు తన నివేదికలో స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో డాక్టర్ నమ్రత జన్మించారు. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్.. జేజేఎం మెడికల్ కాలేజీలో ఎండీ గైనకాలజీని ఆమె పూర్తి చేశారు. అనంతరం విజయవాలో తన వైద్య వృత్తిని ప్రారంభించారు. అలా ఫెర్టిలిటీ సెంటర్‌ను స్థాపించారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు మారిన ఆమె.. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో సైతం ఈ కొత్త ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేశారు. అయితే డాక్టర్ నమ్రత.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని ఆసుపత్రుల కు వచ్చే పేద మహిలను లక్ష్యంగా చేసుకుని.. ఈ దందా కొనసాగించారుఅలా మహిళలకు నగదు ఆశ చూపించి.. వారి గర్భాలను కొనసాగించేలా ఒప్పందాలు సైతం చేసుకున్నారు. దీంతో సంతానం లేని దంపతులకు ఆ మహిళల గర్భాన్ని సరోగసీగా చెప్పి.. వారి నుంచి రూ. 20 నుంచి 30 లక్షల వరకు వసూల్ చేశారు. ఇలా కోట్లాది రూపాయిలు సంపాదించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో ఈడీ సైతం ఈ కేసులో ఎంట్రీ అయింది. అంతేకాకుండా.. ఈ కేసులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈడీ ఎంట్రీతో ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు బహిర్గతం అవుతాయనే ఒక చర్చ సైతం సాగుతోంది.




# అలా ఎదగాలంటే స్వదేశీ వస్త్రాలు ఉపయోగించాల్సిందే

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** దిన్ దయాళ్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ నివాళులర్పించారు. ఈరోజు (గురువారం) ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలు తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పుకొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని ఎంపీ పేర్కొన్నారు.ఇతర దేశాలపై ఆధారపడకూడదని స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపు ఇచ్చారన్నారు. అక్టోబర్ 2న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశాన్ని అభివృద్ధిలో 4వ స్థానానికి మోదీ తీసుకువచ్చారని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ తగ్గించారని.. గొప్ప సంస్కరణ తీసుకువచ్చారని కొనియాడారు. అమెరికా లాంటి దేశాలు టారిఫ్ పేరిట ఇబ్బందులు పెడుతు న్నా.. దేశంలో అనేక స్టార్టప్ సంస్థలు తీసుకువస్తున్నారని అన్నారు. సేవ పక్వడలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపుని చ్చారు. 2047 వరకు దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగా లంటే వస్త్రాలు ఉపయోగించాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.



# గురుకుల నియామకాలపై హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్ :**గురుకుల నియామకాల భర్తీకి సంబంధించి తెలంగాణ హైకోర్టు లో నమోదైన పిటిషన్‌ని తాజాగా విచారించింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది.తెలంగాణ గురుకుల నియామకాల వ్యవహారం హైకోర్టుకు చేరగా.. దీనిపై న్యాయస్థానం కీలక తీర్పు వెల్లడించింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా.. మిగిలిన ఖాళీలను పిటిషనర్లతో భర్తీ చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండేళ్ల క్రితం 9 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో చాలా వరకు పోస్టులు మిగిలి పోయాయని.. వాటిని తదుపరి మెరిట్ లిస్ట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరుతూ పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. వచ్చే ఆరు నెలల్లోగా పిటిషనర్లతో ఈ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఖాళీలను పిటిషనర్లతో భర్తీ చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 6 నెలల్లోగా ఈ భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. కోర్టు తీర్పు వల్ల పిటిషనర్లకు ఉద్యోగం లభించే అవకాశం దక్కింది. దీనిపై పిటిషనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం అనగా 2023లో తెలంగాణ గురుకుల నియామక సంస్థ 9 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అవరోహణ క్రమాన్ని పాటించలేదు. అలానే మెరిట్ ఉన్న క్యాండిడేట్స్‌కు మెరుగైన పోస్టులు వచ్చాయి. దీంతో నియమాక ప్రక్రి యలో సమస్యలు తలెత్తాయి. అలానే చాలా పోస్టులు ఖాళీగా ఉండిపోయాయి. అయితే ఈ ఖాళీ పోస్టులను మెరిట్ జాబితాలో తర్వాత స్థానంలో ఉన్న అర్హులైన అభ్యర్థులకు కేటాయించాలని కోరుతూ. కొందరు హైకోర్టులో పిటిషన్లు వేశారు. తాజాగా ఈ పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖాళీ ఉన్న పోస్టులను తర్వాత మెరిట్ వారితో అనగా పిటిషన ర్లతో చేయాలని హైకోర్టు తెలిపింది. ఈమొత్తం ప్రక్రియ ఆరు నెలల్లోగా ముగిసేలా చూడాలని అధికారులను ఆదేశించింది.



# సోషల్ మీడియాలో ఆ పోస్టులు పెడితే కఠిన చర్యలు: డీజీపీ జితేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25:** సోషల్ మీడియాలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి తెలంగాణ డీజీపీ జితేందర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు డీజీపీ. సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరవాలని ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఉత్తర్వులు జారీ చేశారు డీజీపీ జితేందర్. కాగా, ఇటీవల సోషల్ మీడియాలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. ఎంతోమంది అమాయకులు వీటి బారీన పడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సైబర్ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదల పెట్టవద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. ఇలా చేస్తే సైబర్ నేరాలకు అడ్డుకట్టు వేయవచ్చని పోలీసులు భావిస్తున్నారు.




# గే యాప్ ద్వారా ఛాటింగ్ హొటల్‌కు వెళ్తే ఛీటింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25:**ప్రముఖ గే యాప్ అయిన గ్రైండర్ యాప్ ద్వారా పరిచయమైన యువకుడి చేతిలో మోసపోయిన మరో యువకుడు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. గ్రైండర్ యాప్ ద్వారా ఇద్దరు యువకులు ఛాటింగ్ చేసుకున్నారు. ఆ ఇద్దరిలో ఒకరు మాదాపూర్‌లో డాక్టర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరూ కలవాలని నిర్ణయించుకుని అయ్యప్ప సొసైటీలో ఓయో రూమ్ బుక్ చేసుకున్నారుఆ ఓయో రూమ్‌కు వెళ్లిన తర్వాత డాక్టర్‌పై మరో యువకుడు అఘాయిత్యానికి పాల్పడడానికి ప్రయత్నించాడు . డాక్టర్ నిరాకరించటంతో అతడిపై దాడికి దిగాడు. తనకి డబ్బులు ఇవ్వకుంటే ఇలా ప్రైవేట్ గా కలిసిన విషయాన్ని ఇంట్లో చెబుతానని డాక్టర్‌ను ఆ యువకుడు బెదిరించాడు. దీంతో భయపడిన డాక్టర్ 5000 రూపాయలు చెల్లించి అక్కడి నుంచి బయటపడ్డాడు.బయటికి వచ్చాక ఆ డాక్టర్‌ను ఆ యువకుడు ఫాలో అయ్యాడు . డాక్టర్ పనిచేస్తున్న హాస్పిటల్ కి వెళ్లి న్యూసెన్స్ క్రియేట్ చేశాడు. మరిన్ని డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో సదరు డాక్టర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు గాలింపులు చేపడుతున్నారు.




# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, మెహర్ నగర్, గౌస్ కొండ, రామలింగంపల్లి, భీమనపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మానం, పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషి చేస్తుందని తెలిపారు. జలాల్‌పూర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్- 1, యూనిట్- 2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మన్నె వెంకట్ రెడ్డి, అనిరెడ్డి జగన్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, మార్కెట్ సుర్వి వెంకటేశ్, రేణిగుంట లాలయ్య, కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి పాల్గొన్నారు.




# ఆ కాంట్రాక్ట్ ఉద్యోగులకు దసరా కానుక వచ్చేసింది

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెర్రాసిస్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు పనిచేస్తున్న ఫీల్డ్ స్టాఫ్‌ను.. ఇకపై భూభారతి కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ద్వారా వారిని టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణిస్తూ గౌరవప్రదమైన గుర్తింపు కల్పించింది. ఇప్పటివరకు ప్రైవేట్ సంస్థ తరఫున ధరణి ఆపరేటర్లుగా పనిచేసిన ఈ సిబ్బందిని.. తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌గా నియమించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత స్థిరపడింది.ప్రభుత్వం తీసుకున్న మరో కీలక నిర్ణయం ఏంటంటే వేతనాల పెంపు. ఇంతవరకు రూ.12 వేల జీతం పొందుతున్న ఫీల్డ్ స్టాఫ్‌కు.. ఇప్పుడు రూ.28,148ల వరకు పెంచారు.

# రంగారెడ్డి నగర్‌లో దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న గుబ్బల లక్ష్మీనారాయణ గారు





రంగారెడ్డి నగర్ డివిజన్‌లో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ గారు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.25వ వార్షికోత్సవాన్ని ఇంత భవ్యంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. "ఇది నా ఎనిమిదో సంవత్సరం ఈ ఉత్సవాల్లో పాల్గొనడం.. దుర్గామాత ఆశీస్సులు నాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నాను" అని గుబ్బల లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి నగర్ దుర్గామాత కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శుక్రవారం,
సెప్టెంబర్ 26, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# రౌఫ్, ఫర్హాన్‌పై ఫిర్యాదు చేసిన బీసీసీఐ




దుబాయ్: ఆసియాకప్‌లో గత ఆదివారం సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భాగంగా ఇండియా, పాకిస్థాన్ జట్లు తలపడిన విషయం తెలిసిందే.ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు హరీస్ రౌఫ్, షాహిబ్జాద ఫర్హాన్ ప్రవర్తించిన తీరును భారత్ ఖండించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ వద్ద అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసింది. బుధవారం రోజున ఆ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీకి ఈమెయిల్ ద్వారా ఆ ఫిర్యాదు చేశారు. ఒకవేళ లిఖితపూర్వకంగా ఫర్హాన్, రౌఫ్‌లు ఆ ఆరోపణలను ఖండిస్తే అప్పుడు ఐసీసీ దీనిపై దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ముందు ఆ ఇద్దరూ విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా ఐసీసీ ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు వ్యతిరేకంగా అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి సంఘీభావంగా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని కెప్టెన్ సూర్య పేర్కొన్న విషయం తెలిసిందే. సూర్య చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఉన్నట్లు పీసీబీ ఆరోపించింది.సెప్టెంబర్ 21వ తేదీన జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ బౌండరీ లైన్ వద్ద రౌఫ్ కొన్ని సంకేతాలు చేశాడు. చేతి వేళ్లతో 6-0 చూపిస్తూ, విమానాలు కూలినట్లు సంజ్ఞ చేశాడు. గిల్, అభిషేక్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగాడు. ఇదే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన ఫర్హాన్.. సెలబ్రేషన్‌లో భాగంగా తన బ్యాట్‌తో గన్ ఫైరింగ్ చేస్తున్నట్లు ఫోజు పెట్టాడు. ఐసీసీ ముందు ఆ ఇద్దరు ప్లేయర్లు వివరణ ఇవ్వకుంటే వాళ్లు ప్రవర్తనా నియమావళి కింద శిక్ష ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి.ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ చైర్మెన్ మోషిన్ నఖ్వీ కూడా బుధవారం తన ఎక్స్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశాడు. క్రిస్టియానా రోనాల్డోకు చెందిన స్లో మోషన్ వీడియోను పోస్టు చేశారు. విమానం అకస్మాత్తుగా కూలుతున్నట్లు ఆ వీడియోలో రోనాల్డ్ సంకేతం ఇస్తాడు. రౌఫ్ కూడా ఇలాంటి సంజ్ఞ చేశాడు.

# ఫైనల్లో భారత్ బంగ్లాపై ఘన విజయం



దుబాయ్: ఆసియా కప్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. టోర్నీలో అపజయమెరుగని టీమ్‌ఇండియా ..మరో మ్యాచ్ మిగిలుండగానే ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. బుధవారం జరిగిన సూపర్-4 పోరులో భారత్ 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టీమ్‌ఇండియా 20 ఓవర్లలో 168/6 స్కోరు చేసింది. అభిషేక్‌శర్మ(37 బంతుల్లో 75, 6ఫోర్లు, 5సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, హార్దిక్ పాండ్యా(38) ఆఖర్లో చెలరేగాడు. రిషాద్(2/27) రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనలో బంగ్లా 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్(51 బంతుల్లో 69, 3ఫోర్లు, 5సిక్స్‌లు) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. కుల్దీప్‌యాదవ్ (3/18), బుమ్రా (2/18), వరుణ్ (2/29) జట్టు విజయంలో కీలకమయ్యారు.

అభిషేక్ ధమాకా: టోర్నీలో సూపర్‌ఫామ్ మీదున్న అభిషేక్‌శర్మ మరోమారు అదరగొట్టాడు. ఆరు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న అభిషేక్..మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. మరో మూడు బంతుల తేడాతో కీపర్ జేకర్ అలీ క్యాచ్ విడిచిపెట్టడంతో అభిషేక్‌కు రెండో సారి లైఫ్ వచ్చింది. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ మంచి పరిణతి కనబరిచాడు. నసుమ్ నాలుగో ఓవర్‌లో వరుస బంతుల్లో గిల్ ఫోర్, సిక్స్‌తో విరుచుకుపడగా, తానేం తక్కువ కాదన్నట్లు అభిషేక్ బ్యాటు ఝులిపిస్తూ సిక్స్ కొట్టడంతో 21 పరుగులు వచ్చాయి. మరుసటి ఓవర్‌లో ముస్తాఫిజుర్‌కు సిక్స్‌తో స్వాగతం పలికిన అభిషేక్ మరో సిక్స్‌తో ఆకట్టుకున్నాడు. తన దూకుడును మరో స్థాయికి తీసుకెళుతూ ఈ యువ బ్యాటర్ నాలుగు ఫోర్లతో 17 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్‌ఇండియా వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన రిషాద్ హుస్సేన్ బౌలింగ్‌లో తొలి బంతిని ఫోర్‌గా బాదిన గిల్ మూడో బంతికి ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ప్రమోషన్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్ దూబే(2) తీవ్ర నిరాశపరిచాడు. స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుంటాడనుకున్న దూబే..రిషాద్ బౌలింగ్‌లో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అభిషేక్ 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్..అభిషేక్‌కు జతకలిశాడు. వీరిద్దరు ఇన్నింగ్స్ చక్కదిద్దుతారు అనుకున్న తరుణంలో ముస్తాఫిజుర్ 12వ ఓవర్‌లో అభిషేక్..రిషాద్ సూపర్ ఫీల్డింగ్‌తో రనౌట్ అయ్యాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి సూర్య కూడా ఔట్ కావడంతో టీమ్‌ఇండియా 114కు నాలుగు వికెట్లు కోల్పోయింది. తిలక్‌వర్మ(5) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. శాంసన్ కంటే ముందు వచ్చిన అక్షర్‌పటేల్(10 నాటౌట్) జిడ్డుగా ఆడగా, ఉన్నంతసేపు హార్దిక్‌పాండ్యా ట్రేడ్‌మార్క్ షాట్లు ఆడటంతో టీమ్‌ఇండియాకు పోరాడే స్కోరు దక్కింది. తొలి 10 ఓవర్లలో 96 పరుగులు చేసిన టీమ్‌ఇండియా..బంగ్లా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చివరి 10 ఓవర్లలో 72 పరుగులు చేసింది. బంగ్లాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన తంజిద్ హసన్ (1)..దూబేకు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పర్వేజ్‌తో కలిసి సైఫ్ హసన్..భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. వరుణ్ 5వ ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 పరుగులతో జోరు ప్రదర్శించాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన కుల్దీప్..పర్వేజ్‌ను ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 42 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌నకు బ్రేక్ పడింది. హృదయ్(7) ఊరించే బంతితో అక్షర్ పటేల్ బోల్తా కొట్టించగా, షమీమ్ హుస్సేన్(0)ను వరుణ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సైఫ్ దూకుడు తగ్గించలేదు. ఈ క్రమంలో పలుమార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న సైఫ్ 36 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్యకుమార్ సూపర్‌త్రోతో అలీ(4) రనౌట్ కాగా, బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. సైఫ్‌ను బుమ్రా పెవిలియన్ పంపగా, తిలక్ బౌలింగ్‌లో ముస్తాఫిజుర్(6) ఆఖరి వికెట్‌గా ఔటయ్యాడు.

# రోహిత్, కోహ్లీ ఎక్కడ



క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా ఆస్ట్రేలియావన్డే సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుకున్నట్లుగానే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరగబోయే వన్డే సిరీస్‌కు టీమ్ ఇండియాలో అభిషేక్ శర్మకు చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది.ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్‌శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్‌రెండో, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్‌శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.ఇరానీ కప్ కారణంగా ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు , తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్టార్ ప్లేయర్స్ గైర్హాజరుఈ ఇండియా జట్టులో రజత్ పటీదార్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ వంటి ప్రముఖ యువ ఆటగాళ్ల పేర్లు లేకపోవడానికి ప్రధాన కారణం ఇరానీ కప్. కాగా అక్టోబర్ 1 నుంచి ఇరానీ కప్ ప్రారంభం కానుండగా, ఈ ఆటగాళ్లు రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్‌లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు రజత్ పటీదార్ కెప్టెన్‌గా, రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్రజత్ పటీదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వ రన్, ఆర్యన్ జుయాల్, రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్, తనుష్ కొటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్ దీప్, అన్షుల్ కంబోజ్, సారంగ్. ఈ విధంగా బీసీసీఐ సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇస్తూ, యువ ఆటగాళ్లకు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను నిరూపించుకునేఅవకాశాన్ని ఇచ్చింది.

# వైన్స్ షాప్ టెండర్స్‌కు తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ ఎప్పటినుంచంటే




తెలంగాణలో కొత్త వైన్స్ షాప్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు దుకాణాల కేటాయింపునకు సంబంధించి టెండర్ ప్రక్రియ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. శుక్రవారం(సెప్టెంబర్ 26) నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిన కొత్త వైన్స్ షాపులను కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. దరఖాస్తు ఫీజును గతం కంటే లక్ష రూపాయలను పెంచుతూ.. రూ.3లక్షలుగా నిర్ణయించారు. దుకాణాల కేటాయింపులో కులాల వారీగా రిజర్వేషన్లు కల్పించారు. గౌడ్ లకు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. జిల్లా కలెక్టర్ల సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను నిర్ధారించారు. 5వేల జనాభా కలిగిన గ్రామాలకు 50లక్షల రూపాయలు లైసెన్స్ ఫీజుగా నిర్ణయించారు. 5000 నుంచి 50వేల జనాభా కలిగిన ప్రాంతాలకు రూ.55లక్షలు, 50వేల నుంచి 1లక్ష జనాభా వరకు రూ. 60లక్షలు, 1లక్ష నుంచి 5లక్షల వరకు జనాభాకు కలిగిన ఏరియాలకు రూ.65లక్షలు, 5లక్షల నుంచి 20లక్షల జనాభాకు రూ.85 లక్షలు, 20లక్షల పైచిలుకు జనాభా కలిగిన ప్రాంతంలోని వైన్స్ షాపులకు రూ.1కోటి 10లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆరు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 రిటైల్ అవుట్‌లెట్‌లకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందుగానే కొత్త వైన్స్ షాప్ టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా కేటాయించనున్నారు. ప్రస్తుతం 2023-25 దుకాణాల లైసెన్స్ గడువు ఈ ఏడాది నవంబరు 30తో ముగియనుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ4 వైన్ షాపులు 2,620 వరకు ఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 690 మద్యం దుకాణాలున్నాయి. కేవలం వైన్స్ షాపు దరఖాస్తుల ద్వారానే రూ.3,500 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న రూ.2 లక్షల దరఖాస్తు ఫీజును రూ.3లక్షలకు పెంచారు. కొత్త మద్యం పాలసీ అమలు చేస్తే.. కేవలం 30 రోజుల వ్యవధిలోనే ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజుల ద్వారా 30 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు.

# మీ ఫైనాన్షియల్ గోల్ ఏంటి దాన్ని రీచ్ అయ్యేందుకు ఇలా చేస్తున్నారా




పెళ్లి, సొంత ఇల్లు, కారు.. ఇలా చాలామందికి చాలారకాల అవసరాలు కోరికలు ఉంటాయి. వీటికి కావల్సిన డబ్బుని అనుకున్న టైంలో సంపాదించాలంటే దానికి సరైన ప్లానింగ్ అవసరం. మరి అది ఎలా ఉండాలో ఇప్పుడు చూద్దాం.షార్ట్‌కట్స్ వద్దుత్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది షార్ట్ కట్ దారులు వెతుకుంటారు. ఇలాంటి దారుల వల్ల మరింత ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి డబ్బు సంపాదించడం కోసం మీకున్న స్కిల్స్‌పై మాత్రమే ఆధారపడాలి అనేది నిపుణుల సూచన. డబ్బు సంపాదించడానికి ఉద్యోగం, వ్యాపారం వంటివి మాత్రమే ప్రధానమైన దారులుగా ఎంచుకోవాలి. ఇక వస్తున్న డబ్బుని రెట్టింపు చేయడం కోసం సేవింగ్స్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి ఆప్షన్స్ ఎంచుకోవాలి.మీ డబ్బుని మీరే.వీలైనంత త్వరగా ఫైనాన్షియల్ గోల్ రీచ్ అవ్వాలంటే ఖర్చులు తగ్గించడం కూడా నేర్చుకోవాలి. ఖర్చుల్ని వీలైనంత తగ్గించుకుని మిగిలిన డబ్బుని సేఫ్ ఆప్షన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా సేవింగ్స్ చేయాలి. డబ్బుని నిర్వహించే పనిని వేరొకరిపై పెట్టకూడదనేది నిపుణుల సలహా. ఎవరి డబ్బుని వారే ఖర్చు చేస్తుంటే దానిపై వారికి పూర్తి కంట్రోల్ ఉంటుంది. అయితే పెట్టుబడులు, సేవింగ్స్ వంటి విషయాల్లో నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.సెకండ్ ఇన్‌కమ్ఫైనాన్షియల్ గోల్‌ని త్వరగా రీచ్ అవ్వాలంటే రెండో ఇన్‌కమ్ సోర్స్ కూడా క్రియేట్ చేసుకోవాలి. ఖాళీ సమయాల్లో ఏదైనా స్కిల్ లేదా ఆర్ట్ వంటివి నేర్చుకుని పార్ట్ టైం జాబ్ లేదా ఫ్రీలాన్స్ జాబ్స్ వంటివి చేయొచ్చు. ట్యూషన్స్ చెప్పడం, క్రాఫ్ట్స్ చేసి అమ్మడం, దుస్తులు డిజైన్ చేయడం వంటివి. ఓపికగా..ఇక చివరిగా ఎక్కువ డబ్బు సంపాదించాలి అనుకున్నప్పుడు దానికి తగినంత సమయం ఇవ్వాలి. మ్యూచువల్ ఫండ్స్ వంటి ఇన్వెస్ట్‌మెంట్స్ అయినా ఇతర పెట్టుబడులు అయినా ఐదు నుంచి పదేళ్ల వ్యవధిలో మాత్రమే మంచి రిటర్న్స్ ఇస్తాయి అన్న విషయం గుర్తుంచుకోవాలి. తక్కువ సమయంలో డబ్బు సమకూరడం అంత ఈజీ కాదు. కాబట్టి కొంత టైం పెట్టుకుని అప్పటివరకూ ఓపికతో వెయిట్ చేయాలి.పెళ్లి, సొంత ఇల్లు, కారు.. ఇలా చాలామందికి చాలారకాల అవసరాలు కోరికలు ఉంటాయి. వీటికి కావల్సిన డబ్బుని అనుకున్న టైంలో సంపాదించాలంటే దానికి సరైన ప్లానింగ్ అవసరం. మరి అది ఎలా ఉండాలో ఇప్పుడు చూద్దాం.షార్ట్‌కట్స్ వద్దుత్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది షార్ట్ కట్ దారులు వెతుకుంటారు. ఇలాంటి దారుల వల్ల మరింత ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి డబ్బు సంపాదించడం కోసం మీకున్న స్కిల్స్‌పై మాత్రమే ఆధారపడాలి అనేది నిపుణుల సూచన. డబ్బు సంపాదించడానికి ఉద్యోగం, వ్యాపారం వంటివి మాత్రమే ప్రధానమైన దారులుగా ఎంచుకోవాలి. ఇక వస్తున్న డబ్బుని రెట్టింపు చేయడం కోసం సేవింగ్స్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి ఆప్షన్స్ ఎంచుకోవాలి.మీ డబ్బుని మీరే.వీలైనంత త్వరగా ఫైనాన్షియల్ గోల్ రీచ్ అవ్వాలంటే ఖర్చులు తగ్గించడం కూడా నేర్చుకోవాలి. ఖర్చుల్ని వీలైనంత తగ్గించుకుని మిగిలిన డబ్బుని సేఫ్ ఆప్షన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా సేవింగ్స్ చేయాలి. డబ్బుని నిర్వహించే పనిని వేరొకరిపై పెట్టకూడదనేది నిపుణుల సలహా. ఎవరి డబ్బుని వారే ఖర్చు చేస్తుంటే దానిపై వారికి పూర్తి కంట్రోల్ ఉంటుంది. అయితే పెట్టుబడులు, సేవింగ్స్ వంటి విషయాల్లో నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.సెకండ్ ఇన్‌కమ్ఫైనాన్షియల్ గోల్‌ని త్వరగా రీచ్ అవ్వాలంటే రెండో ఇన్‌కమ్ సోర్స్ కూడా క్రియేట్ చేసుకోవాలి. ఖాళీ సమయాల్లో ఏదైనా స్కిల్ లేదా ఆర్ట్ వంటివి నేర్చుకుని పార్ట్ టైం జాబ్ లేదా ఫ్రీలాన్స్ జాబ్స్ వంటివి చేయొచ్చు. ట్యూషన్స్ చెప్పడం, క్రాఫ్ట్స్ చేసి అమ్మడం, దుస్తులు డిజైన్ చేయడం వంటివి.ఓపికగా.

# వరుసగా నాలుగో రోజూ నష్టాలే టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగుతుండడంతో దేశీయ సూచీలు వరుసగా నాలుగో రోజు కూడా నేల చూపులు చూస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు హెచ్1బీ వీసాల విషయంలో తీసుకున్న నిర్ణయం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి బలహీనపడడం, ఇండియన్ ఈక్విటీ మార్కెట్లు ఓవర్ వెయిట్ జోన్‌లో ఉన్నట్టు హెచ్‌ఎస్‌బీసీ ప్రకటించడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను ఎదుర్కొంటు న్నాయి (బుధవారం ముగింపు (81, 715)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 150 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఒక దశలో లాభాల్లోకి వచ్చింది. ఆ తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు భారీగా నష్టపోయాయి. బ్యాంకింగ్, వాహన, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను ఉపసంహరించుకోవడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి.వెంటనే నష్టాల్లోకి జారుకుంది. ప్రస్తుతం ఉదయం 10:40 గంటల సమయంలో సెన్సెక్స్ 185 పాయింట్ల నష్టంతో 81, 529 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 51 పాయింట్ల నష్టంతో 25, 004 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, కేఫిన్ టెక్, వేదాంత, టిటాగర్ రైల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి టాటా మోటార్స్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఇన్ఫో ఎడ్జ్, పేటీఎమ్, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 53 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 33 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.64గా ఉంది.

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' మూవీ రివ్యూ




ఆంధ్రప్రదేశ్ ఉప మఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కళ్యాణ్‌నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా మొదటగా విడుదలైంది. అయితే భారీ అది ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలంతా గ్యాంగ్ స్టర్ డ్రామా 'ఓజీ' మీదనే ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి 'హరిహర వీరమల్లు' సినిమా కంటే కూడా మొదటి నుండి 'ఓజీ' మీదనే అందరికీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కోసమే కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా జనం ముందుకు వచ్చింది. మరి యంగ్ డైరెక్టర్ సుజీత్ తో డీవీవీ దానయ్య నిర్మించిన 'ఓజీ' వారి అంచనాలకు తగ్గట్టుగా ఉందో లేదో తెలుసుకుందాం.ఓజెస్ గంభీర (పవన్ కళ్యాణ్) జపాన్ లో ఓ దాడి నుండి తప్పించుకుని యుక్తవయసులో ఇండియాకు షిప్ లో బయలుదేరతాడు. అందులో సత్యా దాదా (ప్రకాశ్ రాజ్)పై అటాక్ జరిగితే... ఓజీ రక్షిస్తాడు. దాంతో సత్యదాదా ఓజీని తనతో పాటు ముంబై తీసుకెళ్ళిపోతాడు. అక్కడ అండర్ వరల్డ్ డాన్ గా సత్యాదాదా పేరు తెచ్చుకుంటాడు. అతనికి కుడి భుజంగా ఓజీ నిలుస్తాడు. ఓ హార్బర్ ను బేస్ చేసుకుని సత్యదాదా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తాడు. ఇద్దరు కొడుకులున్న సత్య దాదా ఓజీని తన మూడో కొడుకుగా భావిస్తుంటాడు. అయితే అనుకోని అవాంతరం కారణంగా సత్య దాదా కుటుంబాన్ని వీడి ఓజీ అజ్ఞాతంలోకి వెళ్ళిపోతాడు. అక్కడ డాక్టర్ కన్మణి (ప్రియాంక అరుల్ మోహన్) ని పెళ్ళి చేసుకుంటాడు. ఎప్పుడైతే ఓజీ ముంబైని విడిచి వెళ్ళిపోతాడో అప్పుడు సత్యాదాదా ఒకప్పటి స్నేహితుడైన పొలిటీషియన్ మిరాజ్ కర్ (తేజ్ సప్రూ) కొడుకులు జిమ్మీ (సుదేవ్ నాయర్), ఓమీ (ఇమ్రాన్ హష్మీ) అండర్ వరల్డ్ పై పట్టు బిగించే ప్రయత్నం చేస్తారు. ఈ సమయంలో కొడుకులిద్దరినీ పోగొట్టుకున్న సత్య దాదాకు ఓజీ అవసరం పడుతుంది. మరి సత్యా దాదా కోసం ఓజీ తిరిగి ముంబైకి వచ్చాడా? మిరాజ్ కర్ కొడుకులకు ఓజీ ఎలా బుద్ధి చెప్పాడు? ముంబై అండర్ వరల్డ్ ను ఒకప్పుడు గడగడలాడించిన ఓజీ అసలు ఎందుకు అజ్ఞాతం లోకి వెళ్ళాల్సి వచ్చింది? చేయని తప్పుకు ఓజీ తనకు తానే ఎందుకు శిక్ష వేసుకున్నాడు? దాని పర్యవసానం ఏమిటనేది? మిగతా కథ.ముంబై అండర్ వరల్డ్ నేపథ్యంలో గడిచిన యాభై యేళ్ళలో వివిధ భాషల్లో ఎన్నో సినిమాలు వచ్చాయి. ఆ రకంగా చూస్తే 'ఓజీ' కోసం సుజీత్ రాసుకున్న కథేమీ కొత్తది కాదు. ఈ నేపథ్యంలో అనేక కథలు వచ్చాయి. అయితే... హీరో, విలన్ తో పాటు ఇతర పాత్రలకు సుజీత్ ఇచ్చిన ఎలివేషన్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. జపాన్ లో కథ మొదలు కావడంతో ఏదో కొత్త విషయాన్ని సుజీత్ చెప్పబోతున్నాడనే భావన ఆడియెన్స్ కు కలుగుతుంది. జపాన్ నుండి ముంబై మహా నగరానికి వచ్చిన తర్వాత సత్యదాదా నేర సామ్రాజ్యాన్ని ఓజీ విస్తరింప చేయడం, పేరరల్ గవర్నమెంట్ ను నడిపించే వరకూ అది వెళ్ళడం ఆసక్తికరంగా ఉంది. రొటీన్ అండర్ వరల్డ్ స్టోరీగా ఇది పైకి కనిపించినా... సుజీత్ తనదైన మార్క్ స్క్రీన్ ప్లే తో లేయర్స్ గా ఈ కథను నడిపిన తీరు ఆకట్టుకుంటుంది. సత్యా దాదా కుటుంబానికి ఓజీ దూరం కావడం, అజ్ఞాతంలో అతను గడిపిన జీవితం, భార్యతో అనుబంధం, కూతురు కోసం పరితపించే సన్నివేశాలు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ సాగే బ్లడ్ షెడ్ ఒకింత అసహనానికి గురి చేసినా... షార్ప్ ఎడిటింగ్ కారణంగా అదేమంత పెద్ద అవరోధంగా అనిపించదు. 1993లో ముంబై నగరాన్ని కుదిపేసిన బాంబ్ బ్లాస్ట్ ఇన్సిడెంట్ ను జ్ఞప్తికి తెచ్చేలా ఈ కథను సుజీత్ రాసుకున్నాడు. క్యారెక్టర్స్ ఎలివేషన్స్ మీద పెట్టిన శ్రద్ధ సుజీత్ అండ్ టీమ్ స్టోరీ మీద పెట్టలేదని తెలిసిపోతోంది. కథ మరింత బలంగా ఉండి ఉంటే 'ఓజీ' రేంజ్ మరింత పెరిగి ఉండేది.నటీనటుల విషయానికి వస్తే... పవన్ కళ్యాణ్ ఎంట్రీ కాస్త ఆలస్యంగా జరిగినా... స్టోరీలో మిక్స్ చేసిన విధానం ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటుంది. పవన్ కళ్యాణ్ తెర మీద కనిపించే ప్రతి సీన్ 'హై' లో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దాంతో ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయం. నాన్ చాక్ తో పవన్ కళ్యాణ్ చేసే ఫస్ట్ ఫైట్ చూస్తే... కెరీర్ ప్రారంభంలో పవన్ చేసిన యాక్షన్ సీన్స్ గుర్తొస్తాయి. అలానే క్లయిమాక్స్ లో చేతిలోకి తీసుకునే ఆయుధానికి 'జానీ' పేరు పెట్టడం కూడా ఫాన్స్ కు గూస్ బంప్స్ తెప్పించేదే. ఈ సినిమాలో పవన్ తర్వాత ఖచ్చితంగా మాట్లా డాల్సింది శ్రియారెడ్డి గురించి. సత్యా దాదా కోడలిగా పౌరుషానికి ప్రతీక అన్నట్టుగా శ్రియారెడ్డి... గీత పాత్రను పోషించింది. అండర్ వరల్డ్ డాన్ పాత్రలు ప్రకాశ్ రాజుకు కొట్టినా పిండే అయినా... మరింత మెచ్యూరిటీ తో దీన్ని పోషించారు. ఇమ్రాన్ హష్మీ స్క్రీన్ ప్రెజెన్స్ సూపర్. ఈ మధ్య వచ్చిన 'రజాకార్' మూవీలో సర్దార్ పటేల్ గా నటించిన తేజ్ సప్రూ ప్రధాన ప్రతినాయకుడిగా యాక్ట్ చేశారు. ప్రియాంక అరుల్ మోహన్ కు లిమిటెడ్ స్క్రీన్ స్పేస్ లభించినా... మెరుగైన నటన ప్రదర్శించింది. ఇతర ప్రధాన పాత్రలను సుదేవ్ నాయర్, అర్జున్ దాస్, అభిమన్యుసింగ్, 'కిక్' శ్యామ్, వెంకట్, హరీశ్ ఉత్తమన్, ఉపేంద్ర లిమాయే, శుభలేఖ సుధాకర్ తదితరులు పోషించారు. అజయ్ ఘోష్, జీవా, రాహుల్ రవీంద్రన్, సుహాస్, శ్రీకాంత్ అయ్యంగార్, సమ్మెట గాంధీ కూడా తెర మీద కనిపిస్తారు. జాకీష్రాఫ్ ఒకే ఒక్క సీన్ లో మెరుపులా మెరిశాడు.బేసికల్ గా ఓజీ సినిమాను నిలబెట్టింది నటీనటులే కాదు... చీఫ్ టెక్నీషియన్స్ కూడా. తమన్ ఎప్పటి లానే తన ఆర్. ఆర్.తో కట్టి పడేశాడు. పవన్ కళ్యాణ్ తో తను వర్క్ చేసిన 'వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో' సినిమాలకు మించి పోయేలా నేపథ్య సంగీతం అందించాడు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస బెస్ట్ సినిమాటోగ్రఫీ అందించారు. నవీన్ నూలీ తన ఎడిటింగ్ తో మెస్మరైజ్ చేశాడు. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. డీవీవీ దానయ్య ఖర్చుకు వెనకాడలేదనే విషయం ప్రతి ఫ్రేమ్ లో తెలుస్తోంది. సుజీత్ ఓ ఫ్యాన్ బోయ్ గా ఈ సినిమాను తీశాడనేది అర్థమౌతోంది. ఓపెనింగ్ నుండి ఎండింగ్ వరకూ నాన్ స్టాప్ గా సాగే యాక్షన్ సీన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఏ మేరకు అలరిస్తాయో చెప్పలేం కానీ యాక్షన్ మూవీస్ ఇష్టపడే వారికి 'ఓజీ' దసరా డబుల్ ధమాకా అని చెప్పొచ్చు.ట్యాగ్ లైన్: ఓజీ ఊచకోత!రేటింగ్ : 3/5

# 'ఓజీ' షోలో విషాదం థియేటర్‌లో స్పీకర్లు కూలి అభిమానులకు తీవ్ర గాయాలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు.ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బాక్సాఫీస్ వద్ద ఓజీ సంచలనం పవన్ ఫ్యాన్స్‌కు కిక్కిచ్చిన డైరెక్టర్.





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ మూవీ దూసుకుపోతుంది. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకు ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. డైరెక్టర్ సుజీత్ రూపొందించిన ఈ మూవీపై పవన్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తర్వాత పవన్ నుంచి వచ్చిన పవర్ ఫుల్ గ్యాంగ్స్ మూవీ. ఇందులో ప్రియాంక మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హష్మీ కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమాకు థమన్ అందించిన మ్యూజిక్ అదిరిపోయిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఓజీ సినిమా డైరెక్టర్ సుజీత్ గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు. ఓజీ వెనుక మాస్టర్ మైండ్.. సుజీత్ బ్యాగ్రౌండ్ ఏంటీ.. ? కేవలం స్టార్ హీరోలతోనే సినిమాలు చేస్తూ వరుస హిట్స్ అందుకుంటున్నారు. 11 సంవత్సరాలలో కేవలం మూడు సినిమాలు మాత్రమే తెరకెక్కించారు.డైరెక్టర్ సుజీత్.. అచ్చ తెలుగబ్బాయి. పుట్టింది అనంతపురంలో.. చెన్నైలో ఫిల్మ్ కోర్స్ చేశాడు. చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఆసక్తి. దీంతో 17 ఏళ్లకే షార్ట్ ఫిల్మ్ తీయడం స్టార్ట్ చేశారు. పూరి జగన్నాథ్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేయాలనుకున్నారు. కానీ అలా జరగలేదు. దీంతో సొంతంగా షార్ట్ ఫిల్మ్స్ తీయడం ప్రారంభించారు. 30 వరకు షార్ట్ ఫిల్మ్స్ తీశారు. ఓ తెలుగు ఛానల్ నిర్వహించిన కాంటెస్ట్ లో రన్ రాజా రాన్ అనే షార్ట్ ఫిల్మ్ తో విజేతగా నిలిచారు.ఆ తర్వాత యూవీ క్రియేషన్ నుంచి అతడికి ఆఫర్ వచ్చింది. ముందుగా వాళ్లకు లవ్ స్టోరీ చెప్పగా.. దానిని పక్కనపెట్టేశారు. దీంతో బాధతో ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ కథ మైండ్ కు తట్టింది. కట్ చేస్తే ఆ మూవీ సూపర్ హిట్ అయ్యింది. అదే రన్ రాజా రన్.ఈ సినిమా ఈ తర్వాత ప్రభాస్ హీరోగా సాహో సినిమాను తెరకెక్కించారు. మేకింగ్ పరంగా హాలీవుడ్ రేంజ్ లో రూపొందించారు. కానీ మూవీకి అంతగా రెస్పాన్స్ రాలేదు. ఆ తర్వాత బాలీవుడ్ నుంచి వరుస ఆఫర్స్ వచ్చాయి. కానీ కొన్ని కారణాలతో అక్కడ సినిమా చేయలేకపోయాడు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి కాల్ రావడంతో .. సొంత కథతో సినిమాను రూపొందించారు. అదే ఓజీ. 2022లో మొదలైన ఈ మూవీ.. దాదాపు మూడేళ్లు షూటింగ్ జరుపుకుంది. ఈ సినిమా మొత్తం ఓజాస్ గంభీర (పవన్ కళ్యాణ్) పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది.పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. 2020లో ప్రవల్లిక అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. ఆమె హైదరాబాద్ లో డెంటిస్ట్. ప్రస్తుతం సుజీత్, పవన్ కాంబోలో వచ్చి ఓజీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ అందుకుంటుంది. ముఖ్యంగా ఇందులో పవన్ ఎలివేషన్ సీన్స్ అదిరిపోయాయి.

# సమంత ధరించిన లగ్జరీ వాచ్ చూశారా రేటు ఎంతో తెలిస్తే ఉలిక్కిపడతారు



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది.ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన టనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుందిఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అక్కినేని నాగార్జున



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఏఐ సాయంతో తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు క్రియేట్ చేస్తున్నారని వాటితో పలు వెబ్ సైట్స్‌లలో బిజినెస్ చేస్తున్నారని ఇలాంటి పనులను వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలని నాగార్జున తన పిటిషన్‌లో కోరారు. ఇంతకుముందు ఇలాంటి విషయం మీదే బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.నాగార్జున తరపున పిటిషనర్ హైకోర్టులో వాదిస్తూ.. ఏఐ సాయంతో నాగార్జున పోర్నోగ్రఫీ కంటెంట్, లింక్స్ క్రియేట్ చేశారని కోర్టుకు వెల్లడించారు. టీ షర్టులపై ఆయన ఫోటో ముద్రించి బిజినెస్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి పనులపై వెంటనే చర్యలు తీసుకుని నాగార్జున వ్యక్తిగత హక్కులను కాపాడాలని పిటిషన్‌లో కోరారు. అంతేగాకుండా నాగార్జున ఏఐ వీడియోలు క్రియేట్ చేసిన దాదాపు 14 వెబ్ సైట్స్‌ని వాటికి సంబంధించిన లింక్స్‌ని తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం నాగార్జున వ్యక్తిగత

# బిగ్ బాస్ 9 ప్రియాశెట్టి నటించిన సినిమా ఏదో తెలుసా



బిగ్ బాస్ సీజన్ 9 సక్సెస్ ఫుల్‌గా కంటిన్యూ అవుతుంది. ఇప్పటికే బిగ్ బాస్ సీజన్9 ప్రారంభమై రెండు వారాలు పూర్తైన విషయం తెలిసిందే. అయితే ఈ సారి బిగ్ బాస్ హౌజ్‌లోకి సెలబ్రిటీలతో పాటు, కామనర్స్ కూడా వెళ్లిన విషయం తెలిసిందే. కామనర్స్‌లో ప్రియా శెట్టి ఈ మధ్య చాలా ట్రోల్ అవుతుంది. అగ్ని పరీక్షలో తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈ చిన్నది హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత మాత్రం తన మాటతీరుతో కాస్త నెగిటివిటీ సంపాదించుకుంటుంది.ఈ మధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియా శెట్టికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. అది ఏమిటంటే? హౌజ్‌లో కామనర్‌గా అడుగు పెట్టిన ప్రియా శెట్టి ఓ సినిమాకు ఆడిషన్ ఇవ్వడమే కాకుండా, ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందంట. కానీ చివరి నిమిషంలో ఆ సినిమాలో మీడియాలో ఎక్కడ చూసిన ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియా శెట్టికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. అది ఏమిటంటే? హౌజ్‌లో కామనర్‌గా అడుగు పెట్టిన ప్రియా శెట్టి ఓ సినిమాకు ఆడిషన్ ఇవ్వడమే కాకుండా, ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందంట. కానీ చివరి నిమిషంలో ఆ సినిమాలో నటించే ఛాన్స్ మిస్ చేసుకుందంట. ఇంతకీ ఆ హీరో ఎవరంటే.టాలీవుడ్ స్టార్ , రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన పెళ్లి చూపులు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ టాలీవుడ్ స్టార్ హీరోగా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే విజయ్ చాలా సినిమాలు చేసిన విషయం తెలిసిందే, అందులో కొన్ని హిట్స్ అందుకుంటే మరికొన్ని ఫ్లాప్ అయ్యాయి. అయితే ఆయన నటించిన సినిమాల్లో డియర్ కామ్రేడ్ మూవీ ఒకటి.టాలీవుడ్ స్టార్ , రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన పెళ్లి చూపులు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ టాలీవుడ్ స్టార్ హీరోగా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే విజయ్ చాలా సినిమాలు చేసిన విషయం తెలిసిందే, అందులో రోజుల పాటు ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొన్నదంట. అయితే ఈమె సినిమాలో చేస్తున్న విషయం తమ తల్లిదండ్రులకు చెప్పలేదంట.ఈ మూవీలో నటించేందుకు ప్రియాశెట్టి ఛాన్స్ కొట్టేసిందంట. విజయ్ దేవరకొండకు చెల్లి పాత్రలో నటించే అవకాశం వచ్చిందంట. దీంతో ఈ బ్యూటీ కొన్ని బాగా చేస్తుంది, సిస్టర్ లా చూసుకుంటాం అని చెప్పినా కూడా ప్రియా వాళ్ల పేరెంట్స్ తనను షూటింగ్‌కు పంపలేదంట.అలా డియర్ కామ్రేడ్ మూవీలో అవకాశాన్ని మిస్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇందులో నిజం ఎంత ఉందో తెలియదు కానీ ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.ఒకరోజు ఈ విషయం తెలుసుకున్న వారు, షూటింగ్ వద్దూ.. ఏం వద్దూ అంటూ తనను షూటింగ్ స్పాట్ నుంచి ఇంటికి తీసుకెళ్లారంట. చిత్ర యూనిట్ బాగా చేస్తుంది, సిస్టర్ లా చూసుకుంటాం అని చెప్పినా కూడా ప్రియా వాళ్ల పేరెంట్స్ తనను షూటింగ్‌కు ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.ఇక ప్రియాకు సినిమాలంటే చాలా ఇష్టం అంట. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్ అగ్నిపరీక్షలోకి వెళ్లి, తన ఆటతీరు, మాటతీరుతో ఆడియన్స్‌ను మెప్పించి హౌజ్‌లోకి అడుగు పెట్టింది. కానీ తన మాటతీరుతో ఈ బ్యూటీ హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత చాలా నెగిటివిటీ మూటగట్టుకుంటుంది.ఇక ప్రియాకు సినిమాలంటే చాలా ఇష్టం అంట. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్ అగ్నిపరీక్షలోకి వెళ్లి, తన ఆటతీరు, మాటతీరుతో ఆడియన్స్‌ను మెప్పించి హౌజ్‌లోకి అడుగు పెట్టింది. కానీ తన మాటతీరుతో ఈ బ్యూటీ హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత చాలా నెగిటివిటీ మూటగట్టుకుంటుంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567